సోమవారం 03, నవంబర్ 2025

## రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధి ప్రజలకు చేరుతుంది



మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్

3లో




తెలుగు దినపత్రిక
https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

## తెలంగాణ రౌండప్



## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కి బ్రహ్మారథం పడుతున్న ప్రజలు

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**ఆమనగల్లు, నవంబర్ 02 (అక్షర గళం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో నియోజక వర్గ ప్రజలు కాంగ్రెస్ ప్రచారానికి బ్రహ్మారథం పడుతున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం యూసుఫ్ గూడా డివిజన్ లోని పలు బస్తీల్లో కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్నప్పుడు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు బ్రహ్మారథం పడుతున్న తీరు కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. కల్వకుర్తి ఎన్నికల్లో ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపించినందుకు సీఎం రేవంత్ రెడ్డి సహాయ, సహకారాలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను తీసుకువచ్చానని, జూబ్లీహిల్స్ ప్రజలు సెంటిమెంట్ కు కాకుండా అభివృద్ధిని కోరుకుంటూ కాంగ్రెస్‌ని గెలిపించడానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు సంసిద్ధులై ఉన్నారన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, డోకూరి ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, మాజీ వైస్ ఛైర్మన్ గుర్రం కేశవులు, జిల్లా నాయకులు కృష్ణ నాయక్, ఖాదర్ ఖాద్రి, శ్రీరాములు, క్యామ రాజేష్, షాబుద్దీన్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, మాజీ సర్పంచ్లు ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం, కడమోని శ్రీశైలం, డైరెక్టర్ చేగురి వెంకటేష్, వెంకట్ రెడ్డి, అంజన్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, శ్రీను నాయక్, గాజుల రమేష్, శేఖర్ గౌడ్, కాలే మల్లయ్య, విజయ్ నాయక్, రామక్రిష్ణ, పత్య నాయక్, జైపాల్, బద్ది వెంకటేష్, రాజ్య నాయక్, పత్య తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యతకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి




**కుత్బుల్లాపూర్ నవంబర్02,(అక్షర గళం):** దేశ ఐక్యతకు ప్రతిఒక్కరూ తన వంతు కృషి చేయాలని జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్, బాలానగర్ ఎస్ఐ సరిత రెడ్డిలు అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం స్వామీ వివేకానంద యూత్ ఆధ్వర్యంలో 'రన్ ఫర్ నేషన్' స్ఫూర్తితో 3కే రన్‌ను జండా ఊపి ప్రారంభించారు. బాలానగర్ డివిజన్ పరధిలోని ఐడిపిఎల్ డిమార్ట్ వద్ద ప్రారంభమైన ర్యాలీ గూడెన్మెట్ క్రాస్ రోడ్స్ మీదుగా కుత్బుల్లాపూర్ క్రాస్ రోడ్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా ఎస్ఐ సరిత రెడ్డిమాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, విలువలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు.

ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మీనాథ్, కిషర్ బాబు, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక మాస వనభోజనం మహోత్సవం

**కుత్బుల్లాపూర్ నవంబర్ 02, (అక్షర గళం):** కార్తీక మాసం పురస్కరించుకుని హెచ్ఎంటి కాలనీలో శ్రీ కామాక్షి విశ్వకర్మ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వన భోజన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వాహకులు




పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సహస్ర నిత్య బృందం చేసిన నృత్య ప్రదర్శన సభికులను విశేషంగా




ఆకట్టుకున్నది. చిన్నారులు వివిధ నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మలు కుటుంబ సభ్యులతో కలిసి పెద్దఎతున్న పాల్గొనారు. నిర్వాహకులు వచ్చిన వారందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సభ్యులు ముకుంద చారి, శేఖర్ చారి, అశోక్ కుమార్,కిరణ్ చారి, శశాంక్ చారి,హేమలత, వాణి, లాస్య, భారతి, రేణుక,సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోరుకుంటున్నారు

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**ఆమనగల్లు, నవంబర్ 02 (అక్షర గళం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం యూసుఫ్ గూడాలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చింది కాబట్టి ప్రజల ముందుకు ఓట్లు అడుగుతోందన్నారు. కానీ బీఆర్ఎస్ పార్టీ మాత్రం ప్రజలను మోసం చేసిందని, డబుల్




బెడ్రూం ఇళ్లు, ఇంటికో ఉద్యోగం, మరెన్నో హామీలు ఇచ్చి ఏదీ అమలు చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలన్నింటిలో ఉచిత విద్యుత్, రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాలు సమర్థవంతంగా అమలు అవుతున్నాయని, ఇప్పటి వరకు 70 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామని, మేము అభివృద్ధి - సంక్షేమం రెండు కళ్లలా చూస్తామన్నారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, డోకూరి ప్రభాకర్ రెడ్డి, మోత్య నాయక్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, మాజీ వైస్ ఛైర్మన్ గుర్రం కేశవులు, జిల్లా నాయకులు కృష్ణ నాయక్, ఖాదర్ ఖాద్రి, శ్రీరాములు, క్యామ రాజేష్, షాబుద్దీన్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, మాజీ సర్పంచ్లు ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం, కడమోని శ్రీశైలం, డైరెక్టర్ చేగురి వెంకటేష్, వెంకట్ రెడ్డి, అంజన్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, శ్రీను నాయక్, గాజుల రమేష్, శేఖర్ గౌడ్, కాలే మల్లయ్య, విజయ్ నాయక్, రామక్రిష్ణ, పత్య నాయక్, జైపాల్, బద్ది వెంకటేష్, రాజ్య నాయక్, పత్య తదితరులు పాల్గొన్నారు.

అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం

# ప్రభుత్వ విద్యారంగాన్ని ఉపాధ్యాయులు పరిరక్షించుకోవాలి..

**రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**




కృష్ణారెడ్డి రజిత దంపతులను సన్మానిస్తున్న గుత్తా సుఖేందర్ రెడ్డి


**ఆమనగల్లు,నవంబర్ 02 (అక్షర గళం):** ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి విద్యా విధానాలలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల గురుతర బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. మాడుగుల మండలం గిరి కొత్తపల్లి గ్రామానికి చెందిన కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, నమస్తే ఉపాధ్యాయ పత్రిక సహాసంపాదకులు ఇట్టే కృష్ణారెడ్డి పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఆదివారం హైదరాబాదులోని ఓ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఎస్టీయుటిఎస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి గుత్తా సుఖేందర్రెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్, మాజీ ఎమ్మెల్యే కత్తి నరసింహ రెడ్డి, ఎస్టి యు రాష్ట్ర అధ్యక్షుడు భీమనాథుని రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్, మాజీ అధ్యక్షుడు పర్వత్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎస్టియు జిల్లా అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఏటేటా విద్యార్థుల సంఖ్య పడిపోతూ ప్రభుత్వ పాఠశాలలు మనుగడ ప్రమాదకరంగా మారుతుందని విచారణ వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్రంలో ప్రవేట్ పాఠశాలల్లో 36 లక్షల మంది విద్యార్థులు ఉండగా, ప్రభుత్వ పాఠశాలలో 18 లక్షలకు పడి పోయిందనీ పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థులకు మధ్య అనుబంధం పెరగాలనీ, వృత్తిని ఉపాధ్యాయులు అంకితభావంతో నిర్వర్తించాలని కోరారు. సమాజంలో ఉపాధ్యాయ వృతి గౌరవప్రదమైనదనీ వృత్తి విలువలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సుఖేందర్ రెడ్డి అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయులు సమాజసేవకు పునరంకితం కావాలనీ కోరారు. ఉపాధ్యాయులు హక్కుల తో పాటు బాధ్యతలు గుర్తిరిగి మసులుకోవాలనీ చెప్పారు. నిస్వార్థ సేవలకు సమాజంలో చిరస్థాయి గుర్తింపు ఉంటుందనీ సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. మానవతా విలువల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయ వృత్తికి కృష్ణారెడ్డి అందించిన సేవలను కొనియాడారు. ఎమ్మెల్సీ దయానంద్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. విద్యారంగ బలోపేతానికి మరిన్ని సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లిక్కీ అనురుద్రా రెడ్డి, ఎంఈఓ రామారావు, హెచ్ఎం నరసింహ, శంకర్, శృతిలయ కల్చర్ అకాడమీ చైర్మన్ దార్ల చిత్త రంజన్ దాస్, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు సుధాకర్ రెడ్డి, ప్రేమ్ కుమార్ రాధా జయలక్ష్మి శిరీష విశ్వశాంతి ,నీరజ, పాండురంగారెడ్డి, రాంరెడ్డి, నాయకులు గొంది జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సెక్రెటరీ పోల్ రెడ్డి, ఫణి కుమార్ రెడ్డి, మానస, సాయి కిరణ్ రెడ్డి, శిరీష, కవిత, సునిత, రాములమ్మ, యాదవ రెడ్డి, వనజాత, ప్రమోదిత, సబితా, వికాస్, రాజవర్ధన్ రెడ్డి, సాయి కిషోర్, అభినవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బల్మూర్ వెంకట్‌కు విషెస్ తెలిపిన ఫరీద్

**ఆమనగల్లు, నవంబర్ 02 (అక్షర గళం):** ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ జన్మదిన వేడుకలు ఆదివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ఎన్ఎస్ఈయుఐ, యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆమనగల్లు పట్టణ కేంద్రానికి ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్ పాల్గొన్ని కేక్ కట్ చేసి తినిపించి, పులబోకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫరీద్ ఎన్ఎస్ఈయుఐ నాయకులతో మాట్లాడుతూ.. బల్మూర్ వెంకట్ విద్యార్థి సంఘం నాయకుడిగా పనిచేస్తూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ అప్పటి ప్రభుత్వాన్ని నిలదీసి విద్యార్థుల సంక్షేమ కోసం పని చేసిన యువ నాయకుడు బల్మూర్ వెంకట్ అని ఎక్కడ సమస్య ఉన్న అక్కడ తాను ఉండి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడంలో సాటి ఎవరూ లేరని రాష్ట్రంలో పది సంవత్సరాలు టిఆర్ఎస్ పాలనలో జరిగినా అన్యాయాలను ఎండగట్టి ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తేవడానికి తన వంతు ప్రయత్నం చేసిన యువ నాయకుడు వెంకట్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుంది అనడానికి నిదర్శనం ఎమ్మెల్సీ బల్మూర్ అని ఫరీద్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు మంచి భవిష్యత్తు ఉంటుందని పార్టీని నమ్ముకున్న వారికి మంచి రోజులు వస్తాయని తెలిపారు.








# ఘనంగా కార్తీక మాస వన భోజన కార్యక్రమం

**కుత్బుల్లాపూర్ నవంబర్ 02, (అక్షర గళం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాసాని ఫామ్ హౌస్ కార్యాలయంలో కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక మాసం వనభోజనా కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి






కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బిఆర్ఎస్ నాయకులు కృష్ణ పాల్గొని మెమెంటోళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ మాదాస్ వెంకటేష్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, స్థానిక నాయకులు, కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి దాతల విరాళం

**కుత్బుల్లాపూర్ నవంబర్ 02, (అక్షర గళం):** నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మధురా నగర కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ప్రశాంతి హిల్స్ కాలనీకి చెందిన మేకల రవి రూ.50117, మధురా నగర్ కాలనీకి చెందిన శివన్నాయుడు రూ. 11,116 ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు,ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి ధన రూపేణా,వస్తు రూపేణా సహకరించాలని విజ్ఞప్తి చేశారు,ఆలయ నిర్మాణం పూర్తి కావస్తుందని త్వరలో ప్రారంభించనున్న ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరు బాగ స్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో జి.విష్ణువర్ధన్ రావు,సి హెచ్ హేమంత్ రావు,రాంబాబు, ఆర్.ఏ.మద్దయ్య,హన్మంత్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రుద్రాభిషేకము సుదర్శన హెూమము

**బోయినపల్లి, నవంబర్ 02, (అక్షరగళం):** కార్తీకమాసం చిలుకురు ద్వాదశి సందర్భంగా న్యూ బోయినపల్లి ఓల్డ్ ఎయిర్ పోర్ట్ రోడ్డు గల శ్రీ వెంకటేశ్వర వేదాంతవర్ధిని సంస్కృత కళాశాల పాఠశాల యందు ఆదివారం రుద్రాభిషేకము సుదర్శన హెూమము తులసీ దామోదర కళ్యాణము సత్యనారా యణ వ్రతము సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బిసురేంద్ర, జంపన ప్రతాప్, విద్యార్థులు అధ్యాపకులు ,పూర్వ విద్యార్థులు కళాశాల శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం

# రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ది ప్రజలకు చేరుతుంది



## మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ నవంబర్ 02, (అక్షర గళం):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ద్వారా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమా పథకాల లబ్ది ప్రజలకు చేరుతుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గాజులరామారంలో రూ. 47 లక్షలతో మంజూరైన నూతన సిసి రోడ్డు పనులను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పరిశీలించారు.

ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు కృషితో నియోజకవర్గం గణని యంగా అభివృద్ధి చెందుతుందని గుర్తుచేసారు. అనం తరం బస్తీవాసులు కూన శ్రీశైలం గౌడ్‌ని శాలువాతో సత్కారించి హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఇంద్రసేనా రెడ్డి, ఇంద్రసేనా గుప్తా, ఆర్. బాలరాజ్, యాంసాగర్, విద్యాసాగర్, లచ్చిరెడ్డి, వెంకట్ రెడ్డి, సురేష్, వెంకట్ స్వామి, జి.వి రమేష్, శ్రీకాంత్ రెడ్డి, నవీన్ గౌడ్, మురళి గౌడ్, దర్శన్ రెడ్డి, రఘు సాగర్, రఘు గౌడ్‌తో పాటు బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు..



# ఎకరాకు రూ.30 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి

**హైదరాబాద్, నవంబర్ 02, (అక్షర గళం):** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో వ్యవసాయ కళాశాల నిర్మాణానికి సేకరించడానికి ఉద్దేశింపబడిన భూములకు ఎకరాకు రూ. 30 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు రైతు సంఘం నేతలు పశ్య పద్మ, కె. సూర్యనారాయణ, కంబాల శ్రీనివాస్, ఎం.ప్రభులింగం, డిజి నరేందర్ ప్రసాద్‌హలు ఆదిఆరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాలుగా సాగు చేసుకుంటూ రావుడీ పట్టాలు పొందిన నిరుపేద రైతులు, ఇతరుల నుండి కొనుగోలు చేసుకున్న రైతులు సాగు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారని, ఆడపిల్లల పెళ్లి సందర్భంగా ఈ భూములనే వారికి ఇవ్వడం జరిగిందని మంత్రికి వివరించారు. . కుటుంబాలలో ఘర్షణలు జరిగే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ కళాశాలకు భూ సేకరణ కోసం అధికారులు రైతులతో మాట్లాడిన నాటి నుంచి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘంతో బాధిత రైతులు సంప్రదిస్తున్నారు. వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు మేము వ్యతిరేకం కాదని, రైతులు కోరిన విధంగా నష్టపరిహారం న్యాయబద్ధంగా ఉంటే బాగుంటుందని తెలిపారు.

ప్రభుత్వం ప్రకటించిన ఎకరాకు 22 లక్షల రూపాయలు తిరిగి రైతులు కొద్దిమేర కైనా భూమిని కొనుగోలు చేసుకో లేని పరిస్థితి నెలకొందని, ఎకరాకు రూ. 30 లక్షలు ఇవ్వాలని రైతు నాయకులు కోరారు. మొదటినుండి రైతులు కోరుతున్నట్లు మాకు తెలియజేశారు. భూమిని కోల్పోతున్నప్రతి రైతుకు ఇందిరమ్మ ఇల్లు, కుటుంబంలో ఒకరికైనా ఉద్యోగవసతి ఏర్పాటు చేయడం ద్వారా రైతుల ను ఆదుకోవాలని కోరారు. భూములను కోల్పోతున్న రైతులకు నష్టపరిహారంతో పాటు పునరావాసాన్ని కల్పిం చాలని కోరుతున్నాం. రైతుల పొలాల్లో లక్షల రూపాయల ఖర్చుతో త్రవ్విన బావులు, వేసుకున్న బోర్లు గొడ్డు గోదా లను పరిగణలోకి తీసుకోవలని కోరుతున్నాం.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు 46 శాతం పూర్తి

**హైదరాబాద్:** అమృత్ భారత్ రైల్వే స్టేషన్ పథకంలో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను రూ.714.73 కోట్ల వ్యయంతో చేపట్టిన స్టేషన్ అభివృద్ధి పనుల ప్రాజెక్టు మొత్తం పూర్తయితే రైల్వే నెట్‌వర్క్ మరింత బలపడటంతో పాటు, ప్రయాణికులకు ప్రపంచస్థాయి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని కిషన్‌రెడ్డి ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో తెలంగాణలో



అభివృద్ధి పనుల్లో ఇప్పటివరకు 46 శాతం పనులు పూర్తయ్యాయని కిషన్ రెడ్డి ఆదివారం ట్వీట్టర్ వేదికగావెల్లడించారు. మొత్తం పనులు పూర్తయితే ప్రపంచస్థాయి సౌకర్యాలు ప్రయాణీకులకు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. సికింద్రాబాద్ రైల్వే రైల్వే మౌలిక సదుపాయాలను ఆధునికీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. దేశంలోనే అత్యా ధునిక సౌకర్యాలతో కూడిన ప్రముఖ రైల్వే కేంద్రాల్లో ఒకటిగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నిలవనుందని ట్వీట్ చేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ సత్తా చాటాలి: మంత్రి జూపల్లి

**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. నగరంలోని ఎర్రగడ్డ డివిజన్‌లో ఓ ఫంక్షన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు, డివిజన్, బూత్ ఇన్‌చార్జ్‌ల సమావేశంలో మంత్రి పాల్గొని, దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, డివిజన్, బూత్ లెవెల్ ఇన్‌చార్జ్‌లు సమన్వయం చేసుకుని విస్తృత ప్రచారం నిర్వహించాలని చెప్పారు. ప్రతీ ఓటరును కలుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, కాంగ్రెస్ అభ్యర్ధి నవీన్ యాదవ్ విజయానికి ప్రతి ఒక్కరు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

